# అగ్నిప్రమాద బాధితులకు
# చిన్న శ్రీను పరామర్శ

## - తక్షణ సహాయం అందజేత



ఆనందపురం, జననేత న్యూస్: ఆనందపురం మండలం చందక పంచాయతీ పరిధిలోని లోడగలవారి కాలనీలో జరిగిన అగ్నిప్రమాదంలో మూడు పూరిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో ఒక ఇంట్లో ఉన్న సుమారు రూ.7 లక్షల నగదు, 4 తులాల బంగారం అగ్నికి ఆహుతి కావడంతో బాధిత కుటుంబాలు తీవ్ర నష్టాన్ని చవిచూశాయి. విషయం తెలుసుకున్న విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అగ్నిప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించిన చిన్న శ్రీను, ఈ క్లిష్ట సమయంలో పార్టీ, ప్రభుత్వం తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అవసరమైన సహాయం తక్షణమే అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, రూ.5,000 నగదు సహాయాన్ని బాధిత కుటుంబాలకు చిన్న శ్రీను చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం ఎంపీపీ ప్రతినిధి మజ్జి వెంకటరావు, జెడ్పీటీసీ కోరాడ వెంకట్రావు, ముసలి నాయుడు, బోని అప్పలనాయుడు, దాము, బంక శ్రీను, రాంబాబు, జగన్, మహేష్ పాల్గొన్నారు.

JANANETHA
www.jananethanews.com
జననేత
NENU VINNANU - NENU VUNNANU